# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

మంగళవారం 7 నవంబర్ 2023 పేజీలు : 6






## వరి పంటను నాశనం చేసిన ఏనుగుల గుంపు...

▸ బాధితులను పరామర్శించిన పులివర్తి నాని





వివరాలు 2 లో

# బాణాసంచా'కు.. అనుమతులు తప్పనిసరి

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : ఆర్డీవో కిరణ్ కుమార్

- దీపావళి సందర్భంగా టపాకాయల అమ్మకదారుల అనుమతులు తీసుకోవాల్సిందే...
- పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులతో ఆర్డీవో కిరణ్ కుమార్ సమీక్ష
- నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే టపాకాయల అమ్మకాలు జరగాలి : ఆర్డీవో కిరణ్ కుమార్
- టపాకాయల అమ్మకాలకు అనువైన ప్రదేశాలను -రెవెన్యూ,పోలీస్, ఫైర్ అధికారులు సమన్వయంతో పరిశీలించాలి
- లైసెన్సుదారులు తప్పనిసరి జాగ్రత్తలు పాటించి ఎమ్మార్పీ ధరలకు టపాకాయలు విక్రయించాలి

2





సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో కిరణ్ కుమార్

## టీడీపీ ఫుల్ మ్యానిఫెస్టోతో .. వస్తాం

- రాష్ట్రంలో పసుపు జెండా ఎగురేస్తాం
- రాష్ట్రాభివృద్ధి జరగాలంటే బాబు రావాలి
- బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీకి ప్రజల నుంచి అనూహ్యస్పందన
- నెల్లూరునగర నియోజకవర్గపరిధిలోని 53, 54 డివిజన్లలో పర్యటించిన మాజీ మంత్రి నారాయణ

అభివృద్ధి జరిగింది టీడీపీ హయాంలోనే : కోటంరెడ్డి

2







## దళిత సమ్మేళన సభలో... పాశిం

5



ప్రజాప్రశ్న
మంగళవారం 7 నవంబర్ 2023

# బాణాసంచాకు అనుమతులు తప్పనిసరి

- దుకాణాల వద్ద ఏర్పాటు చేయవలసిన ఫైర్ సేఫ్టీ, ఇసుక డ్రమ్ములు, నీటి డ్రమ్ములు సిద్ధంగా ఉండాలి
- దుకాణాల మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలి
- లైసెన్సుదారులు మాత్రమే దుకాణాల్లో ఉండి అమ్మకాలు జరపాలి
- అమ్మకం దారులు నిరంతరం దుకాణాల వద్ద అప్రమత్తంగా ఉండాలి
- నియమ నిబంధనలు పాటించకుండా ఉంటే లైసెన్సులు రద్దు, కఠిన చర్యలు ఉంటాయి
- అధికారులు సమన్వయంతో అమ్మకాల ప్రదేశాలను గుర్తించాలి



తగిన జాగ్రత్తలు పాటించాలనిపేర్కొన్నారు.

**-అనుమతి లేకుండా బాణాసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు**
**-గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి**

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** బాణాసంచా తయారీ, విక్రయాలకు అనుమతులు తప్పనిసరి అని గూడూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఏం. కిరణ్ కుమార్, గూడూరు డీ ఎస్పీ సూర్య నారాయణ రెడ్డి లు అన్నారు. సోమవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో గూడూరు డివిజన్ పరిధిలోనీ పోలీసులు, రెవిన్యూ, అగ్ని మాపక అధికారులు తో సమీక్ష సమావేశం ఆర్డీవో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ నవంబర్ 12 న దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేయనున్న బాణా సంచా విక్రయాల ప్రాంగణాలను పోలీసులు, రెవిన్యూ, అగ్ని మాపక అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో పరివేక్షణ చేయాలనీ సూచించారు.బాణాసంచా దుకాణం ఏర్పాటుకు స్థల యజమాని, పోలీస్, ఫైర్, రెవెన్యూ, వాణిజ్య అనుమతులు తప్పనిసరి అన్నారు. ప్రతి దుకాణం వద్ద టియర్ గ్యాస్ సిలెండర్లు, నీటి వసతి, ఇసుక తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలన్నీ ఖచ్చితంగా పాటిస్తూ దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని నిబంధనలు మీరితే షాపులను సీజ్ చేయనున్నట్టు ఆర్డీవో హెచ్చరించారు.దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే బాణా సంచా దుకాణాలలో వ్యాపారులు నియమనిబంధనలు పాటించాలని సూచించారు.పోలీసు, నగరపాలక, అగ్నిమాపక శాఖలు నిర్ధేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలనుఏర్పాటుచేసుకోవాలని సూచించారు.బాణాసంచా విక్రయించే వ్యాపారులతో పాటు, టపాకాయలు కాల్చే ప్రజలు కూడా

అనుమతి లేకుండా బాణాసంచా నిల్వ చేసినా, తయారు చేసినా, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు డీ ఎస్పీ సూర్య నారాయణ రెడ్డి హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణా సంచా దుకాణాలు ఏర్పాటు లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణాసంచా విక్రయదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.టపాకాయల అమ్మకాలకు అనువైన ప్రదేశాలను రెవెన్యూ పోలీస్, అగ్ని మాపక అధికారులు సమ న్వయంతో పరిశీలించాలని కోరారు. టపాకాయల అమ్మకాల అనుమతులు పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులు చర్యలు తీసుకోవాలి, అధికారులు సమన్వయంతో అమ్మకాల ప్రదేశాలను గుర్తించాలని అన్నారు. లైసెన్సుదారులు తప్పనిసరి జాగ్రత్తలు పాటించాలని ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మ రాదని సూచించారు.దుకాణాల మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలని అన్నారు. లైసెన్సుదారులు మాత్రమే అక్కడ ఉండి అమ్మకాలు జరపాలని అన్నారు. అమ్మకం దారులు నిరంతరం దుకాణాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో గూడూరు తహసీల్దార్ బాల లీలారాణి , చిల్లకూరు తహసీల్దార్ శ్రీనివాసులు , కోట తహసీల్దార్ పద్మావతి,వాకాడు తహసీల్దార్ నరసింహ రావు,చిట్టమూరు విజయలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ గూడూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్స్ హాజరత్ , గూడూరు రూరల్ సీఐ దశరధరామరావు, గూడూరు పట్టణ, రూరల్ ఎస్సై లుమరియు అగ్నిమాపక శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వరి పంటను నాశనం చేసిన ఏనుగుల గుంపు

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పదిపుట్ల బైలు గ్రామం పెరమాల గుడిపల్లి మరియు పేరసానిపల్లి గ్రామలలో ఏనుగులు బీభక్షం సృష్టించాయి. విషయం తెలుసుకున్న చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. ప్రతి సంవత్సరం వేట రైతులు వరి నారు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. పంటలపై ఏనుగులు ధ్వంసం చేయడం బాధాకరం. ఏనుగులు ధ్వంసం చేసిన పంటకు అధికారులు తక్షణమే పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నాని కోరారు

## సీఎం జగన్ ను కలసిన తహాశీల్దారు



**వరదయ్యపాలెం ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం మండలంలో తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న గౌరీ శంకర్ రావు ఇటీవలే డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయన సోమవా రం తాడేపల్లి కాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గౌరవ పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంత`రం డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి కల్పించిన సందర్భంగా సీఎం జగన్ కు జ్ఞాపికను అందజేసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన మీరు ప్రజల కోసం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు,ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు అందజేయడంలో ప్రత్యేక చోరవ చూపాలని చూసించినట్టు తహశీల్దారు గౌరీ శంకర్ తెలిపారు.

# టీడీపీ ఫుల్ మ్యానిఫెస్టోతో వస్తాం



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 53, 54 డివిజన్లలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం సోమవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరపురంలోని శ్రీ వెంకటేశ్వరస్వామిదేవస్థానంలో నారాయణ టీడీపీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న అయ్యప్పస్వాముల భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆనంతరం వెంకటేశ్వరపురంలో ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు పంచుతూ. టీడీపీ చేపట్టనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షుణ్ణంగా వివరించారు. డివిజన్‌కు విచ్చేసిన మాజీ మంత్రి నారాయణ, రమాదేవి దంపతులతో పాటు రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి స్థానిక టీడీపీ నాయకులు, ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. 53, 54 డివిజన్లలో నారాయణ పర్యటనకు ప్రజల నుంచి అనూహ్యస్పందన లభించింది.

### ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ

బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారిటీలో భాగంగా నెల్లూరునగర నియోజకవర్గ పరిధిలో ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తుందని తెలిపారు. ఏ ఇంటింటికి వెళ్లిన ఈ దఫా మన టీడీపీ ప్రభుత్వం ఖచ్చితంగా వస్తుందని ప్రజలు ఆశీర్వదిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా మహానాడులో చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టో ప్రజారంజకంగా ఉందని ప్రజలు చెబుతున్నారన్నారు. టీడీపీ పూర్తి మ్యానిఫెస్టో ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటుండగా అనివార్యకారణాల వల్ల చంద్రబాబు అరెస్ట్ కావడంతో వాయిదా పడిందని తెలిపారు. వచ్చే నెలలో టీడీపీ ఎన్నికల పూర్తి మ్యానిఫెస్టోతో ప్రజల్లోకి వెళ్లడం జరుగుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంతో పాటు నెల్లూరునగర అభివృద్ధి జరిగిందని తెలిపారు. విజన్ ఉన్న నాయకుడు కాబట్టి ఐటి రంగాన్ని అభివృద్ధి చేసి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేశారని కొనియాడారు. అనంతపురం లాంటి ప్రాంతాల్లో కియాను తీసుకొచ్చి అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. చంద్రబాబును ఎన్ని ఇబ్బందులు పెట్టినా.ప్రజల ఆశీస్సులతో ఖచ్చితంగా 2024 ఎన్నికల్లో టీడీపీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించబోతుందని ఘంటాపథంగా చెప్పారు. రాష్ట్రాభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్న చంద్రబాబు రావాలని ప్రజలు నమ్ముతున్నారన్నారు.

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ

నెల్లూరులో అభివృద్ధి జరిగిందంటే అది కేవలం టీడీపీ ప్రభుత్వంలోని మాజీ మంత్రి నారాయణ హయాంలోనే అని చెప్పారు. అనీల్ గెలిచింది కేవలం దొంగ ఓట్లతోనే అని ఎద్దేవా చేశారు. వైసీపీ అవినీతిపాలన సాగిస్తుందని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిపై, వైసీపీ హయాంలో జరుగుతున్న అవినీతిపై ఎప్పుడైనా చర్చలకు తాము సిద్ధమని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లా, మాజీ మున్సిపల్ చైర్మన్ అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి ,ఇంచార్జి జనపాల సుధీర్,ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి,54వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జహీర్, వార్డ్ కార్యదర్శి షాజహాన్, పిరిగల నవీన్, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న
మంగళవారం 7 నవంబర్ 2023



## క్యాట్ ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి పట్టణం విజయనగర్ కాలనీ వద్ద స్థానికంగా ఉన్న శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు 8 మంది దేశవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదటి విడతగా నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్టు (క్యాట్) పోటీపరీక్షల్లో రెండవ లెవల్కి అర్హత సాధించారు. తదుపరి జరిగే రెండవ లెవల్లో కూడా ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ప్రిన్సిపాల్ జమీలా భాషాగారు కోరారు. అర్హత సాధించిన విద్యార్థులకు ఏ.జి.యమ్ సురేష్ డేన్ విజయ్ కుమార్ , ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## దొరస్వామి నాయుడుకు పులివర్తి నివాళి



**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి పట్టణం విజయ్ నగర్ కాలనీ కి చెందిన దొరస్వామి నాయుడు మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులతో కలిసి దొరస్వామి నాయుడు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## టీడీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి పార్టీ ప్రతిష్టను పెంచడంతోపాటు, 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు.సోమవారం ఆయన దొరవారిసత్రం మండలంలోని పూలతోట,ఆనే గొట్టం, వడ్డీ కండ్రిగ గ్రామాల్లో బాబు షూరిటీ,భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లిఅధికార పార్టీ అరాచకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం సైకో జగన్ కాళ్ళ కింద నలిగిపోతుందన్నారు.వాక్ స్వాతంత్రం సైతం లేకుంట పోయిందన్నారు.ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపీ అరాచకాల నుండి ప్రజలకు రక్షణ కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి తీరాలన్నారు.రానున్న ఎన్నికల్లో టిడిపిని ప్రజలంతా ఆశీర్వదించి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.



# రైతుల హక్కులు కోసం కలక్టరేట్ ముట్టడి



- మొదటి పంటకు నీళ్లు ఇవ్వాలి లేకుంటే ఉద్యమం మరింత తీవ్రతరం
- ఐ.ఏబి.మీటింగ్ పెట్టి నీళ్లు ఎంత ఇస్తారనేది నిర్ణయం తీసుకోవాలి
- పోలంరెడ్డి దినేష్ రెడ్డి

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** డెల్టా ప్రాంతం రైతుల హక్కులకోసం చలో కలక్టరేట్ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ రైతులతో కలిసి కలక్టర్ కి నీటిని వెంటనే విడుదల చేయాలని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ పోలంరెడ్డి దినేష్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. నెల్లూరు జిల్లా లో కోవూరు నియోజకవర్గం పూర్తి డెల్టా ప్రాంతం సోమశిల నుండి కనిగిరి రిజర్వాయర్ కి వచ్చే నీటి మీద ఆధారపడి పంటలు వేసుకుంటారు,మొదటి పంటకు సోమశిల ప్రాజెక్టు నుండి వచ్చే నీటిలో కోవూరు డెల్టా ప్రాంతం రైతులకు కొన్ని ప్రత్యేక హక్కులు ఉన్నాయి ఆప్రకారం కచ్చితంగా నీళ్ళు ఇవ్వాలి అయితే నేడు సోమశిల లో 30 టి.ఎం.సి ల నీరు ఉన్నప్పటికీ రైతులు పంటలు వేయకండి మేము చెప్పే వరకు ఇరిగేషన్ అధికారులు పత్రికా ముఖంగా ప్రకటన జారీ చేయడం రైతులను ఆందోళనకు గురి చేస్తుంది అని తెలిపారు. గతంలో అనేక సార్లు 19 టి.ఎం.సి ల నీళ్ళు ఉన్నప్పటికీ నీటి సక్రమమైన మనేజ్మెంట్ ద్వారా చివరి వరకు నీరు అందించి పంటలు పండించిన సందర్భాలు ఉన్నాయి మీరు గత రికార్డులు అధికారుల ద్వారా పరిశీలన చేస్తే మీకు తెలస్తోంది అని తెలియచేస్తున్నాను తెలిపారు. తెలుగంగ ద్వారా చెన్నై త్రాగు నీటి కోసం 15 టి.ఎం.సి ల నీరు ఇవ్వాలి కాబట్టి రైతులకు నీళ్ళు ఇవ్వలేమని అధికారులు చెప్పడంలో వాస్తవం లేదని అనుకునుచున్నాము ఎందువలన అంటే చెన్నై త్రాగు నీరు విషయంలో కర్ణాటక,మహారాష్ట్ర ప్రభుత్వాలు వారి వాటాగా ఇవ్వ వలసిన 10 టి.ఎం.సి ల నీళ్ళు విడుదల చేస్తే మన వాటా 5 టి.ఎం.సి.లు కలిపి మొత్తం 15 టి.ఎం. సి ల నీరు చెన్నై విడుదల చేస్తాం కానీ నేడు కర్ణాటక మహారాష్ట్ర ప్రభుత్వాలు నీళ్ళు ఇవ్వకుండా మొత్తం మనమే ఇవ్వడం అంటే హక్కు దారులుగా ఉన్న మన రైతాంగానికి అన్యాయం చేయడమే అవుతుంది అని తెలిపారు. కనిగిరి రిజర్వాయర్ గేట్లు సరిగా లేకపోవడం వల్ల ఆగస్టు నెల నుండి ఇప్పటి వరకు ప్రతీ రోజు 150 నుండి 200 క్యూసెక్కుల నీరు ఈస్ట్రన్ ఛానల్ ద్వారా లీకేజ్ అవడంతో ఇప్పటి వరకు దాదాపుగా 1.5 టి. ఎం .సి ల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోయింది ఇందుకు ప్రధాన కారణం ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యమే ఈ నీళ్ళు వృధా కాకుండా ఉంటే రైతులకు చాలా ఉపయోగంగా ఉండేది అని తెలిపారు. కోవూరు డెల్టా ప్రాంతం రైతులకు ప్రత్యేక హక్కుగా ఉన్న తొలి పంట నీటిని వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నామని తెలియజేశారు. పంట అదును సమయం తప్పిపోయాక పంటలు వేసినా దిగుబడి రాక రైతాంగం నష్ట పోతుంది ఇప్పటికే కొన్ని రకాల పంటలకు అదును సమయం తప్పి పోయింది కావున మీరు రైతులకు నీరు అందించే విషయంలో వెంటనే నిర్ణయం తీసుకోగలరు అని డిమాండ్ చేశారు. ఇప్పటికే గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో రైతులు అనేక కారణాలు చేత నష్ట పోయి ఉన్నారు ఈపంట వేయకపోతే మరింత నష్ట పోతారు, రైతులు పంటలు వేయకపోతే ఒక్క రైతు మాత్రమే కాదు రైతు కూలీలు నుంచి అనేక మంది ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లేక నష్టపోతారు కావున మీరు అన్ని విధాలుగా పరిశీలించి రైతాంగాన్ని ఆదుకోవాలి అని కోరారు. వెంటనే ఐ. ఏ.బి సమావేశం ఏర్పాటు చేసి నీరు విడుదల చేసి అధికారులు సక్రమంగా కాలువలు పర్యవేక్షణ చేసే విధముగా చూడాలని రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ, కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీగా రైతాంగం అభివృద్ధి కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేయవలసిన బాధ్యత ఉంది కాబట్టి తమరి దృష్టికి తీసుకు వస్తున్నాను కావున మీరు పరిశీలించి పరిష్కారం చేయగలరు అని ఆశిస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని రైతాంగ సమస్యలను ప్రశ్నించారు.

# 15 సైబర్ వలలో చిక్కుకున్న శ్రీ సిటీ ఉద్యోగి నాగరాజు

- అమాయకులకు సైబర్ ఎరా..!
- సైబర్ వలలో చిక్కుకున్న శ్రీ సిటీ ఉద్యోగి
- సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు కొత్తతరహా మోసాలకు తెర
- అకౌంట్లో రూ.75,000 మాయం



**వరదయ్యపాలెం ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సైబర్ నేరగాళ్ల చేతుల్లో శ్రీ సిటీ కాల్ గేట్ కంపెనీ ఎంప్లాయ్ అమాయకుడు పి. నాగార్జున మోసపోయాడు. ఇతను నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలో చోటుచేసుకుంది. ఇతను శ్రీ సిటీ కాల్ గెట్ కంపెనీ ఉద్యోగి. ఫ్రీ క్రెడిట్ కార్డు, క్రెడిట్ కార్డు టైమ్ అయిపోయిందంటూ కాల్ చేయడం ఇలా మోసాలు కూడా అధిక సంఖ్యలో పెరుగుతున్నాయి. అమాయకమైన ప్రజలను మోసం చేయడానికి సైబర్ మోసగాళ్లు ఎలాంటి మార్గం వదలిపెట్టడం లేదు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నా.. ప్రజలు మాత్రం నేరగాళ్ల ఉచ్చులో పడిపోతూనే ఉన్నారు. క్రెడిట్, డెబిట్ కార్డుల వివరాలతో పాటు ఓటీపీ ఎవరికీ చెప్పకూడదని సూచిస్తున్నా.. వాటిని లైట్ తీసుకుంటుండటంతో ఆన్లైన్ మోసాలు పెరుగుతున్నాయి. పోలీసులు ఎంత అవగాహన కల్పించినా అది అవగాహనకు మాత్రమే పరిమితమవుతున్నాయి. క్రెడిట్ కార్డ్ యాక్టివేషన్ అంటూ కాల్ చేసి వేల సంఖ్యలో డబ్బులు కాజేశాడు కేటుగాడు. ఈఘటన తిరుపతిజిల్లా వరదయ్యపాలెం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వరదయ్యపాలెం మండలం ఇంద్రనగర్ పంచాయతీ పద్మావతి పురం గ్రామంకు చెందిన నాగార్జున శ్రీ సిటీ లోని కోల్గేట్ కంపెనీ నందు ఉద్యోగం చేస్తున్నాడు. సైబర్ నేరగాళ్లు ఇతనికి క్రెడిట్ కార్డు సమయం పూర్తయిపోయిందని క్రెడిట్ కార్డ్ యొక్క సమాచారం తెలియజేయాలని కాల్ చేయడంతో క్రెడిట్ కార్డు కదా అని భావించి పూర్తి సమాచారాన్ని సైబర్ నేరగాళ్లకు తెలియచేశాడు.అంతేకాక తన మొబైల్ కు వచ్చిన ఓటీపీ చెప్పమని అడగడంతో ఓటీపీ చెప్పాడు అంతే ఓటీపీ చెప్పడమే ఆలస్యం బ్యాంక్ అకౌంట్ లో నుంచి 75 వేల రూపాయలు మాయమైపోయాయి. నాగర్జునకు డబ్బులు కట్ అయినట్లు మెసేజ్ రావడంతో షాక్ తిన్నాడు.అతను సమాచారం కోరగా కంపెనీకి టైం అయిపోతుందని హడావిడి బస్సు ఎక్కడముతో ఫోన్ రావడంతో ఐసిఐసిఐ బ్యాంక్ వారు ఫోన్ చేశారేమో అనుకుని సమాచారం ఇచ్చానని తెలిపాడు మళ్లీ అదే నెంబర్ కు కాల్ చేయగా రెస్పాన్స్ రాకపోవడంతో మోసపోయానని భావించిన నాగార్జున సైబర్ క్రైమ్ నెంబర్ 1903 కి ఫిర్యాదు చేశాడు. అనంతరం వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై నాగార్జున రెడ్డికి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ప్రజాప్రశ్న
మంగళవారం 7 నవంబర్ 2023

# శ్రీసిటీలో జిల్లా ఎస్ఈబి సమీక్షా సమావేశం

**సూళ్లూరుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ (డిఎస్ఈఓ) ఏ.రాజేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ఈబి) సమీక్షా సమావేశం సోమవారం శ్రీసిటీలో జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్ర మాట్లాడుతూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి చేపట్టాల్సిన ప్రణాళికల గురించి వివరించారు. జిల్లావ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించిన అన్ని మార్గాలను గుర్తించాలని, పోలీసు సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం సంబంధిత చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎలాంటి చట్టపరమైన శిక్షలకు గురవుతారో గ్రామాలలో, కళాశాలలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నాటుసారా తయారీని పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తరలింపు, విక్రయాలను అరికట్టాలని, అలాంటి విక్రయదారులకు శిక్షల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా పెట్టి పూర్తిగా వాటిని తొలగించాలని చెప్పారు. పాత నేరస్థులపై గట్టి నిఘా పెట్టాలన్నారు. జాతీయ రహదారుల్లో ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించడం ద్వారా సూళ్లూరుపేట, ఇతర పరిసర ప్రాంతాల్లోనికి మాదకద్రవ్యాలు రాకుండా అదుపుచేయాలని ఆదేశించారు. జిల్లాను గంజా రహిత జోన్ గా మార్చడానికి ఎస్ఈబి, స్థానిక పోలీసులు సమిష్టిగా కలిసి పనిచేయాలని కోరారు. ఎస్ఈబి సమావేశం ఇక్కడ నిర్వహించినందుకు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ కు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర




సన్నారెడ్డి తన ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. అన్నివిధాలా మంచి వాతావరణం కలిగి పారిశ్రామికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతి జిల్లాను మరింత సురక్షితంగా ఆరోగ్యకరంగా ఉంచడంలో ఈ తరహా సమావేశాలు సహాయపడతాయన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో వున్న శ్రీసిటీని డ్రగ్స్ రహిత, ప్రశాంతమైన నగరంగా తీర్చిదిద్దడానికి ఎస్ఈబి, స్థానిక పోలీసులకు శ్రీసిటీలోని ఉద్యోగులతో సహా ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్షా సమావేశంలో తిరుపతి అర్బన్, రూరల్, తిరుమల, చంద్రగిరి రూరల్, శ్రీకాళహస్తి, పుత్తూరు, నాగలాపురం, గూడూరు, వెంకటగిరి, సూళూరుపేట, నాయుడుపేట, వాకాడు ఎస్ఈబి సీఐలు, ఎస్సైలు, జిల్లా టాస్క్ ఫోర్స్, ఇంటెలిజెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# తక్షణమే స్పందన అర్జీలు పరిష్కరించే విధంగా చర్యలు

- ప్రజలు మీ పరిధి పోలీస్ స్టేషన్ల యందు కూడా ఫిర్యాదు చేయవచ్చు
- వాటిని కూడా స్పందన ఫిర్యాదుగానే పరిగణ
- వృద్ధుల, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యత
- తిరుపతి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సోమవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, సమస్యలకు సానుకూలంగా స్పందించి, ప్రతి ఒక్కరి కేసు విషయాలను కుశలంగా అడిగి తెలుసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు మరియు ఇతరత్రా కారణాలతో ప్రజలు ఫిర్యాదులు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా ఎస్పీ కార్యాలయానికి జిల్లా నలుమూలల నుండి సుమారు "66" మంది వారి సమస్యలను స్పందన ద్వారా విన్నవించుకున్నారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువు



లోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని, సుదూర ప్రాంతాల నుండి ప్రయాసపడి ఎస్పీ కార్యాలయానికి రాలేని వృద్ధులు, మహిళలు వారి పరిధి పోలీస్ స్టేషన్ల నందు ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా స్పందన ఫిర్యాదు లాగానే పరిగణించి, పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఐపిఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు కులశేఖర్, ఎల్అండ్ఓ విమల కుమారి క్రైమ్ వారు పాల్గొన్నారు.

# నెల్లూరులో టీడీపీ జెండా రెపరెపలాడాలి : మాజీ మంత్రి నారాయణ



- పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేయాలి
- చంద్రబాబు మేనిఫెస్టోని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- బాబు షూరుటీ..భవిష్యత్ గ్యారెంటీలో

మాజీ మంత్రి పొంగూరు నారాయణ

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరం గోమతి నగర్లోని నారాయణ క్యాంప్ కార్యాయలంలో బాబు షూరుటీ భవిష్యత్ గ్యారెంటీపై మాజీ మంత్రి నారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డివిజన్ల నాయకులు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు. అదే విధంగా 2024 ఎన్నికల్లో టీడీపీ జెండా రెపరెపలాడాలన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్ల, నగర అధ్యక్షుడు మామిడాల మధు,మునిసిపల్ మాజీ చైర్మన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి .టిడిపి నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చిట్టి గుండెకు గట్టి భరోసా "పద్మావతి చిన్న పిల్లల హృదయాలయం

- తిరుపతి ఎంపీ గురుమూర్తి

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదర్వంలో "జగనన్న సురక్ష" సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. తిరుపతి పద్మావతి చిన్న పిల్లల హృదయాలయంలో ఇప్పటి వరకు 2వేల గుండె ఆపరేషన్లు పూర్తి చేశారని 96% శాతం సర్జరీలు విజయవంతం అయ్యాయని ఈ సందర్బంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పద్మావతి హృదయాలయం డాక్టర్లని, సిబ్బందిని అభినందించారు. పద్మావతి హృదయాలయం నిర్వహిస్తున్న వైద్య సేవల గూర్చి ఎంపీ గురుమూర్తి ముఖ్యమంత్రి కి వివరించారు.

అనంతరం తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారద్యంలోని తమ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట వేసిందని ఆ బాటలోనే తిరుపతిలో చిన్న పిల్లల కోసం పద్మావతి హృదయాలయం నిర్మించి హృద్రోగంతో బాధపడుతున్న ఎందరో చిన్న పిల్లల జీవితాలలో వెలుగులు నింపారని ఆయన అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మారు మూల గ్రామాలలో కూడా మెడికల్ క్యాంప్లు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తూ అవసరమైన వారిని పెద్ద హాస్పిటల్స్ కి కూడా పంపి వైద్యం అందేలా చేయడం జరుగుతుంది అని తమది పేదల ప్రభుత్వం అని ఎంపీ గురుమూర్తి తెలియజేసారు.



ప్రజాప్రశ్న
మంగళవారం 7 నవంబర్ 2023

# కష్టజీవులుకు అండగా ఎర్రజెండా






## సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు




**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** జిలిమండలం మాచవరం గ్రామంలో సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది అనంతర బాణ సంచా కాల్చారు సీపీఎం జెండా ఆవిష్కరణ జిల్లా కార్యదర్శి నాగరాజు జెండా ఎగర వేశారుఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కష్టజీవులు దళితులను అణగారిన వర్గాలను ఐక్యం చేసేదే సిపిఎం పార్టీ అని ఈ గ్రామంలో భూ సమస్య ప్రధానంగా ఉందని పేదలకు భూమిపై శాశ్వత హక్కు వచ్చేంతవరకు సిపిఎం పార్టీ పోరాడుతుందని తెలిపారు పేదల హక్కుల కోసం ఎర్రజెండా ఉద్యమిస్తుందని తెలిపారు. పశ్చిమ బెంగాల్ కేరళ త్రిపురలో లక్షలాది ఎకరాలు పేదలకు భూ పంపిణీ చేపట్టి కష్టజీవులు జీవితాల్లో వెలుగులు నింపిందని కొనియాడారు ఓజిలి మండలంలో వేల ఎకరాలు భూస్వాములు చేతిలో ఉన్నాయని వాటిని స్వాధీనం చేసుకొని పేదల పంచాలని ఆయన డిమాండ్ చేశారు పరిశ్రమ పేరుతో పేదల నుండి బలవంతంగా భూసేకరణ జరపడం సరైన విధానం కాదని అన్నారు సుళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఇకనైనా మాచవరం పేదలకు భూమిపై శాశ్వత హక్కుపట్టాలు మంజూరు విషయంలో అండగా ఉండాలని కోరారు. రెవెన్యూ అధికారులు భూస్వాము లు పే దలను ఇబ్బంది పెడితే పోరుబాట తప్పదని హెచ్చరించారు రాష్ట్రంలో వైసిపి ప్రధాన సమస్యలు గాలికి వదిలేసి టిడిపి వైసిపిలు ఒకరిపై ఒకరు బురద జల్లుకోవడం తగదని హితవు పలికారు విద్యుత్ ఛార్జీలు, ఆస్తి పన్ను విపరీతంగా పెంచి భారాలు వేశారని ఆందోళన వ్యక్తం చేశారు రైతులకు పండించిన పంటకు మద్దతు ధర కల్పించడంలో వైసిపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పదే పదే మీడియా సమావేశంలో 98 శాతం హామీలను అమలు చేశామని అధికారం మనదే అని ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉందని అన్నారు ప్రజలు నేడు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ఈ నేపథ్యంలో ప్రజా సమస్యల్ని రాజకీయ అజెండాగా మారుస్తూ నవంబర్ 15 విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరి సభను ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు సీపీఎం నేత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కష్టజీవులను ఐక్యం చేసే పార్టీ సిపిఎం తెలిపారు మాచవరం పేదలు ఐక్యంగా భూమిపై హక్కు వచ్చేంతవరకు ఉద్యమించాలని తెలిపారు కార్యక్రమంలో శీవకవి ముకుంద వెంకటగిరి సిపిఎం నేత వడ్డిపల్లి చెంగయ్యా చేజర్ల చంద్రకళ పద్మమ్మ గురవయ్య పండయ్య తదితరులు గ్రామస్తులు పాల్గొని పాల్గొన్నారు.



# దళిత సమ్మేళన సభలో పాశిం



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** విజయవాడ మంగళగిరి పార్టీ కార్యాలయం తేదేపా సీనియర్ నేతలుఅధ్యక్షతన జరుగుతున్న దళిత సమ్మేళన సభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూరాష్ట్ర ఎస్సీ కమిటీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు గారు అనంతపురం నుండి మంగళగిరి వరకు సైకిల్ యాత్ర పూర్తి చేసినందుకు వారికి కృతజ్ఞతలు.ఒక్క ఛాన్స్ అని ఈ ప్రభుత్వ నాయకుడు మన దళితుల్ని మోసం చేసి అధికారం లోకి వచ్చాడు.ఈ ప్రభుత్వం అధికారంలో ఉంది అంటే దానికి కారణం అధిక శాతం మన ఓట్ల తోనేమన ఓట్లతో గెలిచి మన పైనె ఈ ప్రభుత్వం దాడులు, అఘాయిత్యాలు చేయిస్తుంది.గతంలో మన నాయకుడు మన కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకు వచ్చారు.ఆర్థికంగా మనం నిలబడటానికి కార్పొరేషన్ ద్వారా నిధులు అందించి మనకు సహాయం చేసిన ఘనత మన నాయకుడిది.ఒక్క ఛాన్స్ అని వచ్చి మన కార్పొరేషన్ నిధులను దారి మళ్లించి వేరే పథకాలకు వాడిన ఘనత ఈ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కింది.అది మన నాయకుడికి ఈ ప్రభుత్వ నాయకుడికి ఉన్న తేడా.కావున రాబోయే రోజులలో మనం మన కాళ్ళ పై నిలబడాలంటే మనమంతా బాబు గారి వెంట ఉండి గెలిపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ %ూజ% సెల్ అధ్యక్షులు డాక్టర్ శ్రీపతి బాబు, మహాజన సైన్యం అధ్యక్షులు చేవూరు సురేంద్ర, నియోజకవర్గ %ూజ% సెల్ అధ్యక్షులు ఏసుపాక పెంచలయ్య,పట్టణం %ూజ% సెల్ అధ్యక్షులు పల్లి కోటేశ్వరరావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి యల్లసిరి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



